ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
ఉదయం*
Largest Circulated Telugu Daily Published From The Capital

వంగడ తరుణానికి కొత్త సమూనాలు
వన్ - ఎస్ - వెర్
బెడ్‌ఫ్రాక్స్, బాబాసూట్స్
మరియు
టెరిన్/కాటన్ బుషర్స్, పూ-షర్ట్స్
పాటిల్ డ్రెసెస్
సుల్తాన్‌బజార్, — హైదరాబాద్
(ఫోన్: 41852)
(ANS)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఉపసంవత్సరములుగ్యారంటీ * ఫోన్: 72247 - గ్రామ్: TEXMOTOR
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43-129 హిమాయత్‌నగర్, సికింద్రాబాద్-3

సంపుటి : 11 సంచిక 7 * సికిందరాబాద్ 7—10—1970 బుధవారం * 6 పేజీలు: 12 పైసలు

అధికార కాంగ్రెస్ నుండి బిజూపట్నాయక్, రౌత్‌రాయ్, మహంతి బహిష్కరణ

పార్టీ కేంద్ర క్రమశిక్షణ కమిటీ తాఖీదుల జారీ

భువనేశ్వర్, అక్టోబర్ 6 (పి టి ఐ)

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజు పట్నాయక్ పి సి. సి అధ్యక్షుడు శ్రీ నీలమణిరౌత్‌రాయ్, పథాని కార్యదర్శి శ్రీ ప్రతాప్ చంద్ర మహంతిలను ఆరు సంవత్సరాలపాటు పార్టీ నుండి బహిష్కరిస్తూ అధికారాంగ కాంగ్రెస్ పార్టీ కేంద్ర క్రమశిక్షణా కమిటి తాఖీదులు జారీ చేసినది

ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి కార్యదర్శి శ్రీ కైలాష్ ఆచార్య ఇచ్చిన పత్రికా విలేకరులకు వెల్లడి చేయడాన్ని వెల్లడించారు

కేంద్ర క్రమశిక్షణ కమిటి నిర్ణయాన్ని ఎ ఐ. సి. సి (అధికార కాంగ్రెస్) ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్ దయాళ్ శర్మ గత నెల 24 తేదీనాడు వారికి ఒక లేఖ ద్వారా తెలియపరిచినట్లు శ్రీ ఆచార్య వివరించారు.

బొట్టి అధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ ఈ ముగ్గురి నాయకులను వారి నుండి ఇదివరకే సస్పెండ్ చేసి సంజాయిషీ కోరారని, వారు దానికి సమాధానం మివ్వనందున పార్టీ నాయకత్వం ఈ నిర్ణయం గైకొన్నదని అయన వివరించారు.

బొలీవియా అధ్యక్షుని రాజీనామా

లాపాజ్ అక్టోబర్ 6 (ఎపి)

బొలీవియా అధ్యక్షుడు అల్ఫోజో ఒవాండో తమ పదవికి చేసిన రాజీనామా [illegible] తమ పదవికి అనర్హులని రుజువు అయిన అల్ఫోజో అన్నారు.

అయితే నేవ్యాకి [illegible] వంశీయులను రక్షిస్తాన్న హామీనిచ్చి తాను రాజీనామా [illegible] చెప్పినట్లు బొలీవియా సమాచార మంత్రి ప్రకటించారు. యు పి ఐ వార్తా సంస్థ తెలియజేసినట్లు

తిరుగుబాటు జరిపిన సైనికదళాల ప్రధాన కార్యాలయ జనరల్ బొలీవియా మురాండాను బహిష్కరిస్తే చేసినట్లు అల్ఫోజో ఒవాండో అంతకుముందు ప్రకటించారు. అధ్యక్షుడికి లొంగిపోయేందుకు మురాండా తిరస్కరించారు.

శ్రీ కె. ఆర్. విష్ణు లండన్ నుండి నేడు తిరిగి రాక

హైదరాబాద్, అక్టోబర్ 6

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి పత్రికల జనరల్ మేనేజర్ అయిన శ్రీ కె. ఆర్ విష్ణు లండన్‌లోని కార్డిఫ్ యూనివర్సిటీలో పత్రికా పర్యవేక్షణలో ఉన్నత శిక్షణ పూర్తి చేసుకుని రేపు ఉదయం 9 గంటలకు విమానంలో నగరానికి వస్తున్నారు

దక్కన్ క్రానికల్ పత్రిక ప్రధానపత్రిక స్వర్గీయ కె. యస్. రాజగోపాల్ కుమారులలో ఒకరైన శ్రీ విష్ణు థాంప్సన్ పౌండన్ ఫెలోషిప్ పొంది కార్డిఫ్ వెళ్లారు. ఈ విధంగా మన దేశం నుండి కార్డిఫ్ వెళ్ళిన ఇద్దరు వ్యక్తులలో ఆయన ఒకరు.

[illegible] తర్వాత శ్రీ విష్ణు యూరప్ మధ్య ప్రాచ్య దేశాలు [illegible] పర్యటించారు.

శ్రీ విష్ణు బి ఎ [illegible] కార్యాలయాలు, పెక్కువారపత్రికలకార్యాలయాలను ఇతర కార్యాలయాలను సందర్శించి ఉపయోగకరమైన పరిచయాలను ఏర్పరచుకున్నారు. కోర్సును పూర్తి చేసుకున్న తర్వాత జరిపిన బరోపా పర్యటనలో ఆయన ఆస్టెండ్, బ్రసెల్స్, పారిస్, నీవా, రోమ్, వెనిస్, ఫ్లారెన్స్, వియన్నా, బాన్, మూనిచ్‌లను సందర్శించారు.

శ్రీ విష్ణు మద్రాస్ నుండి విమానంలో 7వ తేదీ ఉదయం 9 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

చవాన్ సభలో గలభా: ప్రజలపై భాష్పవాయు ప్రయోగం

పూనా, అక్టోబర్ 6 (పిటిఐ)

ఇక్కడ 82 కిలోమీటర్ దూరంలోని యవతమాల్ జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ వసంత్ రావ్ నాయక్ పాల్గొన్న సభలో గలభా జరగడం వల్ల కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ చవాన్ పట్టుబడి, పరిస్థితులలో రాష్ట్రరిజర్వు పోలీసులు జనసమూహంపై భాష్పవాయువు గోళాలను, పాలబాంబులను ప్రయోగించి తరిమివేశారు. జనసమూహం రుద్రవ్ర రాళ్ళపై త్రిశవాన్ కారు కిటికీ అద్దాలు పగిలిపోయినట్లు శంకు పాలపోత్సవాలు అంతరాయం కలిగినది

మైసూర్ ఎస్.వి.డి నుండి 11 మంది పి.ఎస్.పి. సభ్యుల రాజీనామా

బెంగుళూరు, అక్టోబర్ 6 (పి.టి.ఐ)

మైసూరు ప్రదేశ్ శాసనసభలోని 17 మంది ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులలో నుండి ప్రధాన ప్రతిపక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌నుండి వరకొండగురు సభ్యుల రాజీనామా సమర్పించిన వారిలో వారు వాయుకుడు శ్రీ బి. శివ్వరెడ్డికూడా ఉన్నారు.

"ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల" పట్ల అసంతృప్తితో వారి రాజీనామాలు సమర్పించినట్లు ప్రకటించారు సంఘటనలను వివరించడం పేర్కొనలేదుకాని బరోడా మహారాజు త్రిమూర్తి వ్యతిరేకంగా పాలు తున్నట్లు ఆరోపించారు. అధికార కాంగ్రెస్‌తో [illegible] సంబంధాలు [illegible] సంబంధాలు.

నేడే రాష్ట్రపతి ఢిల్లీకి తిరుగు ప్రయాణం

బుడాపెస్ట్, అక్టోబర్ 6 (యుఎన్ఐ)

హంగరీలో నాలుగు రోజుల పర్యటన ముగించుకొని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రేపు ఢిల్లీకి బయలుదేరుతారు.

యు.పి.లో సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వం గురించి అనిశ్చితస్థితి

రాష్ట్రపతి పాలనకు నిరసనగా రాజభవన్‌ముందు ప్రదర్శనలను జరుపాలనే సంకల్పం విరమణ

లక్నో అక్టోబర్ 6 (యు ఎన్. ఐ)

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపు వరకు సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వం గురించి ఎట్టి నిర్ణయానికి రాలేక పోయారు. తమ చర్చలను వాయిదా వేసుకున్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ జనసంఘం, సంయుక్త సోషలిస్టుపార్టీ, భారతీయ క్రాంతిదళ్ వ్యతిరేకపార్టీల సమన్వయ కమిటి ప్రతినిధి ఈ సంప్రతింపుల గురించి పత్రికలకు తాము నిర్ణయించబడలేదని సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వం గురించి కేంద్ర నాయకులతో సంప్రతించి ఒక నిర్ణయానికి రావలసామని తెలిపారు

రాష్ట్రంలో అధ్యక్షపాలనను విధించడంపై ఆక్షేపణ తెలపడానికి రాజభవన్ ముందు దుర్దినం పాటించదలచిన ప్రదర్శనను ఈ నాలుగు నిర్ణయించుకున్నాయి. ఈ విధాయక్ దళ్‌లో బి. కె. డి చేరనిది కనిపిస్తే సమన్వయ కార్యక్రమాన్ని రూపొందించడం కార్యం కాదని తీసివేసి బి. కె. డి లాంచనంగా చేరవలసి ఉన్నదని ఈ ప్రతినిధి అన్నారు [illegible] కాంగ్రెస్ నాయకుడు [illegible] అర్జున్ సింగ్ మహారాష్ట్ర సమాజవాది నందరామ్ అర్జున్ పవార్ వీరేంద్ర శాస్త్రి చరణ్‌సింగ్ రాజ్‌నారాయణ్ రామ్‌సేవక్ యాదవ్ హాజరయినారు.

రాష్ట్రపతిపాలన విధింపునకు నిరసనగా రాజభవన్‌ముందు ప్రదర్శనలు జరుపడం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని వేరే సమావేశం అభిప్రాయపడినట్లు తెలిసినది. గత మూడు రోజులుగా సంప్రతింపులు జరిపి ఐక్యంగా వ్యవహరించడాన్ని

పంచాంగం

బుధవారం అక్టోబరు 7

వ్యక్తికి గాంధ్రమాన భాద్రపద బహుళ సంవత్సర ఆశ్వయుజ శుక్ల నవమి రాత్రి గం 10-53 ని వరకు తదుపరి అష్టమి మూల రాత్రి గం 8-42 ని వరకు తదుపరి పూర్వాషాఢ సూర్యోదయం పూర్వాభాద్ర 4-51 ని కంటె ఉదయం గం -20 ని వరకు

దక్షిణాయనం వర్షఋతు భాద్రపదమాసం శుభము

ఉదయం కర్తృవ్యాపారములకు వారంభములకు వర్యాణములకు ఉద్యోగి ప్రయత్నములకు, స్త్రీలకు పశులకు క్షీరలాభ వస్త్రలాభ ఉపయోగములకు గృహ నిర్మాణములకు మార్పులకు బంధుమిత్రులతో సహవాసానికు శుభము

మధ్యాహ్న తాయం ఉపయోగములు వ్యాపార సంబంధి విషయములకు. ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీలకు పశువులకు ప్రయాణములకు. ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీలకు పశువులకు ఉపకరణములకు శుభము

వ్యాపార రంగము:- వింధి బంగారములు యుధాతరముగా ఎండును. తూనెలు, మూలి గింజలు, ప్రత్తి, జనపనార ధాన్యములు. పర్ల దర హెచ్చును

ఆంధ్రభూమి

బుధవారం, 7 అక్టోబర్ 1970

సదాశయాలు-నీలినీడల రాజకీయాలు-(2)

పదవీ రాజకీయాల అవసరాలకోసం భూస్వామ్య సంస్కరణల పేరిట తొందరపాటు పాలసీలను అనుసరిస్తే వ్యవసాయ రంగం సంక్షుభితమై జటిలమైన సాధించిన "శ్యామల విప్లవం" తిరోగమిస్తుందనే అభిప్రాయ వ్యక్తీకరణతో నిన్నటి సంపాదకీయ వ్యాఖ్యను నిలిపి పరిశేషభాగాన్ని నేటి వ్యాఖ్య ప్రస్తావించాలని సూచించబడింది

సంస్కరణల పాలసీతో వెనవేసుకున్న అంశాలను రెండు భాగాలుగా విడదీస్తే అవగాహన సులభమవుతుంది:- (1) సంస్కరణ ధ్యేయాలు (2) శ్యామల విప్లవానికి తోడ్పడిన పరిస్థితులు

రెండవ భాగాన్ని మొదట తీసుకుందాము.- తీగలాగితే తీగెకు చాలా దూరంగా ఉన్న డొంకల సముదాయం కదులుతుంది:- ఏమిటి సంబంధం ?- అనిపిస్తుంది. కాని నేటి "బీరకాయ పీచు" వంటి ఆర్థికవ్యవస్థలో- "లేగదూడ మేత కోసం తాటిచెట్టు ఎక్కడం" అవసరమవుతున్నది.- అలా సమాధానం చెప్పినవ్యక్తి నిజం పలుకుతున్నాడు:- సామెత పాతపడి - వెనుకటి అర్థాన్ని కోల్పోయింది

కేంద్ర ప్రభుత్వం 1966లో "రూపాయి"ని "డివాల్యూ" చేసింది;- అనగా, విదేశాల కరెన్సీ మారకం మార్కెటులో రూపాయి విలువ దిగజారింది; ఆనాడు మనదేశంలో.- కేంద్ర ప్రభుత్వచర్యను అందరూ మూకుమ్మడిగా విమర్శించారు;- హానికర చర్య అన్నారు;- మన ఆర్థికవ్యవస్థ యింకా నీరసిస్తుందన్నారు;- అప్పట్లో అందరికి కేంద్రనిర్ణయం అవివేకంగా తోచింది.

పరిస్థితులు అలాంటివి;- కాని ఇవాళ వెనక్కు తిరిగి తదనంతర పరిణామాలను ఆధారం చేసుకుని ఆలోచిస్తే డివాల్యుయేషన్ ద్వారా దేశానికి మేలు జరిగింది:- మన రూపాయికి నాడుగాని యివాళగాని అంతగా విలువలేదు.- అతే 1966 తరువాత క్రమంగా పరిస్థితి కొంత మెరుగైంది:- క్రమంగా కుదుట బడుతున్నది

దేశంలో రూపాయి విలువ క్షీణిస్తున్నది:- ఆ సమస్యను అంతర్జాతీయ మారకం సమస్యకు ముడివేయరాదు 1966లో రూపాయి మారకం రేటు అధికారికంగా ఎలా ఉన్నా, నిజమైన మార్కెటువిలువ సగానికి తగ్గిపోయింది; ఉదాహరణకు ఒక బ్రాంతీయుడు రూపాయిల సంచీతో పశ్చిమదేశాలకు వెళితే, అధికారికముగా నిర్ణయించిన మారకం లభించేది కాదు;- బ్రిటిష్ పౌండ్ స్టెర్లింగ్ అమెరికా డాలర్ పశ్చిమ జర్మనీ "ప్రాంక్"- ఆ కరెన్సీకి గిరాకీ ఎక్కువ;- అన్ని దేశాలలోనూ కళ్లకద్దుకుని తీసుకుంటారు;- అదికాక రేటుకంటె ఎక్కువ మొత్తంలో స్థానిక కరెన్సీ చెల్లిస్తారు మన రూపాయిలకు అంతర్జాతీయ కరెన్సీ హోదా లేదు;- పదివేల రూపాయిల సంచీతో జర్మనీ వెళ్లిన భ్రాంతీయుడికి 1966లో ఐదు వేల రూపాయిలకు సమానమైన "ప్రాంకులు" కూడా ఇవ్వడానికి సంశయించేవారు

లేని విలువ ఉన్నదని భావించి మొండితనాన్ని ప్రదర్శించడం ద్వారా ఎగుమతి, దిగుమతి, వాణిజ్యంలో దేశం చాలా నష్టపడింది; రహస్యాల మోసాలు జరిగాయి; మన పరిశ్రమల యజమానులు, ఎగుమతి దారులు దేశాన్ని ప్రభుత్వాన్ని, దగా చేశారు ఆర్థికవ్యవస్థ గాయపడింది;- యథార్థాన్ని అంగీకరించి రూపాయిని డివాల్యూ చేస్తేగాని, దగా, మోసం, నిరోధించడం అసాధ్యం

డివాల్యుయేషన్ తరువాత దిగుమతులను క్రమబద్ధం చేయగలిగారు:- పశ్చిమదేశాల వారిలో ఎక్కువ వ్యాపారం చేయాలనే అభిలాష పెరిగింది;- తత్ఫలితంగా, రసాయనిక-ఎరువులను భారీగా దిగుమతి చేసుకున్నాము ఎరువుల సరఫరా ఒక్కసారిగా పెరగడంతో, వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహం వచ్చింది:- అందరికి సమృద్ధిగా లభించలేదుగాని, దారుణమైన కొంత బాధ నెమ్మదించింది

టాక్టర్లు వచ్చిపడ్డాయి.- పంటసెట్ల ఉత్పత్తి పెరిగింది;- ప్రకృతి కరుణించింది ఇన్ని పరిస్థితులు వ్యవసాయ రంగానికి సహాయం చేశాయి;- ఉత్పత్తి పెరిగింది;- శ్యామల విప్లవాన్ని సాధించాము " అంటున్నారు పాలకులు

ఆర్థికరంగంలో అన్ని పరిణామాలతో లంకె ఉంటుందని మన పాలకులకు తలిసినా, విడివిడిగా చూసి పదవీ రాజకీయాల వ్యామోహంతో పాలసీలను రూపొందించడం మన పాలకుల వ్యసనం

"శ్యామల విప్లవం" ఎలా వచ్చింది ?- వెనక్కు తిరిగి చూడరు. ఏమాటి విప్లవమిది ?- ఇంతటితో సంతృప్తి పడాలా ? దేశం అవసరాలను తీర్చగలిగినంత అభివృద్ధి వచ్చిందా ?- రాలేదు,- సాధించినది స్వల్పం;- ఇంకా ఎంతో

—"మానువ్వాన ఏదూ?"- అన్నాడతడు;- భవదీయుడి కూర్మి వెచ్చెలి;- మహా సంరంభ సంధాయకుడు;- సమస్త విప్లవాలకూ ఆహ్వానసంఘం "ఏర్మెంటు" అధ్యక్షుడు

"చూడకేం? మహరాజులా చూస్తున్నాను"- అన్నారు భవదీయుడు;-వెంటనే నాలిక్కరుచుకుని - "పా పాటు! మహరాజులు కాదు;- కనీసం మా జీమహారాజులా పైలం కాదు; నిజమా పిక్షకుల సంఘం సభ్యుడిలా అనుకోండి!"- నీ పరిణామ కున్నా

"మీ మొహం!- ఏం చేస్తున్నావు"- అన్నాడతడు, క్లాసులో నిద్రపోతున్న స్టుడెంటును లెక్చరరు అడిగి నట్లు-ముప్పై సంవత్సరాల క్రితం స్టుడెంటూ లెక్చరరూ అని గ్రహించకనగను.

"మీరు సెలవిచ్చిందే స్వామీ!"

—"కాదయ్యా! అభ్యుదయ కరోడక గురువుగారూ! నేనేం సెలవిచ్చాను? కొంచెం సరిగా గమనించండి ఇవాళ వాకనలే అక్కటక్కగా ఉంది "-అన్నాడు

"—అసలు విషయం చెప్పవయ్యా,అబ్బ, దయి విశదీకరణ పివవ వయ్యా!"- హుటుగానే అన్నాడు భవదీయుడు :- క్రమంగా భయం పెరగడం తున్నది

"బంగారం ధరలండి! మండిపోతోంది దాని కణం కాపాడలేమ."-పాలసీ ప్రకటన వంటిది చేశాడు

"బంగారం కొంత మనకెందుకు మాన వుడా? అమ్మివేయడమేగాని కొని దురల వాటు నీవు ఇంతవరకూ అలవరచుకోలేదు:- మా సంగతి చూడబోతే మహానుభావులు:- మేలిమి బంగారంపట్టి విప్పవలసిందులు:- ఆదర్శప్రపంచరాజ్యం ఏర్పడే వరకూ మీకు ఎలాగూ పెళ్ళికాదు:- అంతేత పున నిశ్చింతగాఉండాలి:- చెప్పినభావాలు ఆరోగ్యానికి మంచివికావు.-" అది భవదీయుడి హితబోధ

* * *

ఆతడు ఏక్షణాన దేనిగురించి ఆలోచిస్తాడో భగవంతుడికూడా తెలియదు:-ఒక వేళ సదరు భగవంతుడు-నాస్తికులు తప్పు వాయించి పశకిసున్నట్టు లేకపోతే, వాసి, కొమ్ముల తిరిగిన అమెరికా సైకియాట్రిస్టులు కూడా ఊహించలేరు;- అతడిది వహాల బుద్ధి. ఏవేవో ఆలోచనలు మెదుస్తుంటాయి:- వాటిని కోరలుగా మార్చి, కనబడినవాళ్లను కరుస్తూంటాడు.

తనకు తన్జెంటుగా రెండు బిస్కెట్టు బంగారం కావాలన్నాడు:- అశ్చర్యపోయి అణచుకుని అవలిస్తే, బంగారం లాంటి బిస్కెట్టు రెండో, మూడో, ఎదురుగా ఉన్న ఇరానీ హోటల్లో కొని తినినంత డానికి అత్యంతరం లేదన్నాడు భవదీయుడు.- దన వక్రక్రమాని ప్రదర్శించడానికి అంతకన్న శక్తిలేదని విన్నవించు న్నాడు

చాలదన్నాడు: సీరం నిజం బంగారం "బిస్కెట్టు" కావాలన్నాడు

"ఇతే బాబు బొంబాయి, కలకత్తా అలాంటి పట్టణాల్లోకు వెళ్ళి ప్రయత్నం చాలు:- మనం తుకుతున్న మహాగడంలో దొరకవు - ఇంకేమీ జేబులో వంద రూపాయిల నోట్లు ఎన్ని ఉన్నాయి?"

—అతడి హృదయంలో విపరవజ్వాలల చెలరేగాయి;- "వంద రూపాయిల నోటు ఉందంటే విన్నామగాని, ఇంతవరకూ చూడలేదు;- ఈమధ్య అమెరికా వాళ్ళు యిక్కడికి తెచ్చిన వంద్రశిల - పేరు అదేనా?- అదైనా మాకాగుగాని, వంద రూపాయిలనోటు కంటబడలేదనుకోండి;- ఆ చర్య హోటల్ అనుభవం, మాటారకాదూ, అంటారా,- మరిచిపోండి!- అదొక పీడకల;- జాపకం లేదు:- అంత, గురుగారూ, వంద రూపాయిల నోట్లు పేరు చెప్పకండి;- జేబులో నయాపైసాలేక చస్తుంటే. వందలూ వెలూ అంటారు "- హుంకరించాడు

—"మరి బంగారం బిస్కెట్టు అంటున్నారు?"

"-వేనన్నా?-మా లీడరుగారు విన్న రాత్రి ఎవరితోనో మాట్లాడుతూ గమ్మత్తు విశేషం చెప్పారు;- అవతలాయన మా లీడరుగారికి బుర్ర లేదన్నారు;- నేను అవతల గదిలో కూర్చున్నా ఎందుకో భయం వేసింది;- వాళ్ళిద్దరూ తన్నుకుంటారనుకున్నాను:- కొంచెం సరదా వేసింది కూడా;- ఇంచక్కా తన్నుకుంటే బాగుండు నవిపించింది;- వాళ్ళు నీసాలు లేకలుమీద పెట్టుకుని ఎదురెదురుగా కూర్చున్నారు;- వాళ్ళ నీసాలు విసురుకున్నా హాయిగాఉండేదిగా?- ఏమంటారు?" ప్రశ్నించాడు

"నిమ్మదిగా అంటారా?- అద్భుతంగా ఉండేది." అన్నాడు, భవదీయుడు

"బాబా నా మాట నమ్మండి మావోగారి ప్రవస్తకం మీ ప్రమాణం లేని చెబుతున్నాను తన్నుకోలేదు సరదా - చివరకు యిద్దరూ ఒకర్నొకరు విచ్చుకున్నారు;- కాగలించుకున్నారు;- ఎర్రాడే చెరోపాదీ బంగారం బిస్కెట్టు కొనిపారేయడానికి నిశ్చయించుకున్నారు."- అన్నాడు

* * *

ఏరడుగారికి అవతలి "లోతరు" గారి ఉపదేశం నచ్చాడట;-మన దేశంలో బంగారానికి పలికేధర ప్రపంచంలోవిదేశంలోనూ లేదట;- ఆభరణాలూ మీద మీజా. బ్లాకు మార్కెటు బాపతు ధనం-యిపేపీ కారబాలు కావట;- కేవలం అధికధరల పెడధరకు బంగారం ధరను పెంచుతున్నదన్నారట

ఉదాహరణ చెప్పారట;- ఇవాళ ఒక వందరూపాయిల కొనగోలు శక్తి ఎంత?- ఎంత కొంత అనుకుందాము;- ఒక సంవత్సరం గడవకా అవి వందరూపాయిలకు ఇవాళ ఎనభై రూపాయిలకు వచ్చే సరకు మాత్రమే వస్తుంది:-అంటేవందరూపాయిల అమాంతం వంకాయవలె వాడిపోయాయి;- ఎవరై అయాయి;- పోనీ, బ్యాంకులో వేస్తే నూటికి యిరవై వడ్డీ వస్తుందా?- ఇంటి రమ్మగారి జాతీయ బ్యాంకులు కూడా మహా అయితే ఆరు రూపాయిలిస్తాయి;- తక్కిన పద్నాలుగు రూపాయిలూ మంచువలె కరిగిపోయినట్లే కదా?

* * *

బంగారం ధరమాత్రం అలా అలా పెరిగిపోతోంది;-అరిటిపండూ, వయసొచ్చిన అమ్మాయీ, డబ్బు,- రోజురోజుకూ పెరగాలి;- వాటి సహజ లక్షణమది;- అంతేగాని, గిడసబారితే ఎలా? అధిక ధరలకు బుద్ధిరానంతవరకూ, ఉపాయమో, వపాయమో,- దాచుకున్న రూపాయి లకు సెక్యూరిటీ బంగారం ఒకటే;-అంతే పట;- పెంటక బంగారం బిస్కెట్టు కొనేసి దాచడం మంచిదని తీరదూ, లేదూ ఎగ్రిమెంటుకు వచ్చారట.

* * *

"-అంటే గురుగారూ, మనం కూడా బిస్కెట్టు కొనయ్యాలి.- అప్పుడుగా కొనెయ్యాలి " అన్నాడు విప్ప పీకడు

—"అలాగే;- ఎంత వేనా కొంచెం ఆగాలి;- చిల్లర్ కక్కిచ్చి పడిందిగదా?- వాళ్ళ దగ్గర రూపాయిలన్నాయి - అవి, వంద రూపాయిల నోట్లట్టలు;- ఏ బాధ తతే ఆగకెందుకు? మనకేం బాధ ఇంత వరకూ లేదు;- హాయిగా ఉన్నాం;- ఒక వేళ ఖర్చు కనక లాలరీ బిస్కెట్టు కొంటే, పెద్ద యాస్సెటెంటు ఎరిగి దానికి ప్రియుడవనే, వెంటనే బిస్కెట్టు కొనెయ్యాలి - లేకపోతే డబుల్ ప్రమాదం" అన్నాడు భవదీయుడు

అతడు ఆలోచించాడు;- జాగోదయం కలిగిన బుద్ధిగలవాడు వదవారం ఆలోచిస్తే అతడి మనో మోహం విలన్నంతవరకూ ప్రకాశించింది;- "ఇక్కడే ఉండండి గురుగారూ, మా లీడర్పడిగి ఏ రూపాయి తీసుకొస్తాను;- మనం అయిదుగా లాలరీ బిస్కెట్టు కొందాం;-ప్రయోజనం ఎందుకు రాదు?- రాకపోతే సరవన ప్రతం వదలాను;- ఇక్కడే ఉండండి. కదలకండి."-అంటూ బిలింక్ పాగుపడ్డెంలో విశ్రాంతవలె మాయమయాడు

—[గోరాశాస్త్రి]

కోర్టు విడుదల చేసిన ఆఫ్రికన్లపై దక్షిణాఫ్రికా ప్రభుత్వ ఆంక్షలు

వ్యాయమూర్తులందరూ రాజీనామా చేయాలని విద్యార్థుల విజ్ఞప్తి

జోహన్స్‌బర్గ్ అక్టోబరు 6 (ఎ. పి. పి) ప్రైటో యా త్రిరర్తుల కేసు విచారణ సందర్భంలో ఇటీవల విడుదల చేసిన 19 మంది ఆఫ్రికన్ రెబెల్యులకు ప్రభుత్వం గృహ నిర్బంధం ఉత్తర్వుల జారీ పిన దృష్ట్యా దక్షిణాఫ్రికాలో న్యాయమూర్తులందరూ, తక్షణ ఏ పులకు రాజీనామా చేయాలని 1500 మందికిపైగా విద్యార్థులు హజ.న ఒక సమావేశంలో కోరారు.

"కమ్యూనిటీ అభివృద్ధి పథకం"క్రింద ఈ 19మంది ఆఫ్రికన్ స్వేచ్ఛపైలంక్షలు విధిస్తూ దక్షిణాఫ్రికా న్యాయస్థానాలు తీర్పు పెన్సిల్ నర్మగుయం గైకొనడం పట్ల తరసనగా విద్యార్థులు విల్ వాట్‌స్రాండ్ విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రదర్శన జరిపారు

"న్యాయమూర్తులు ఆఫ్రికానాకి ప్రభుత్వ చర్యవల్ల భంగం వాటిల్లిన దృష్ట్యా న్యాయస్థానులందరూ రాజీనామా చేయాలని కోరుతున్నాం" అని విద్యార్థి వాయకుడు హెచ్చరికలిచ్చారు.

కోర్టు వారు విడుదల చేసినప్పటికి ఈ 19 మంది ఆఫ్రికన్లపై ఆంక్షలు ఎందుకు విధించినది న్యాయశాఖ మంత్రి వివరించ సమాధాన మివ్వాలని విద్యార్థులు కోరారు.

ప్రభుత్వ చర్యవల్ల "అసహ్యాన్ని" ప్రకటిస్తూ డర్‌బన్ యూనివర్సిటీ విద్యార్థులు తీర్మానం ఆమోదించారు.

జనవరిలో తెలుగు రచయితల మహాసభలు

సికింద్రాబాద్, అక్టోబర్ 6

అఖిలభారత తెలుగు రచయితల ఇరవై మహాసభలు వచ్చే జనవరి నెలలో జరుగు తాయని ప్రధాన కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తెలియచేస్తున్నారు

తెలుగు రచయితలంతా ప్రతినిధులుగా రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

భారతదేశంలోను, ఇతరదేశాలలోనున్న తెలుగు సాహితీవంతులు ఆంధ్రమహాసభలకు యీ సంవత్సరం జనవరిలో కొప్పళ్లో ఏర్పాటవుతాయని అనుకుంటున్నారు. అఖిల భారత తెలుగు రచయితల మహాసభల కార్యవర్గం కేంద్ర కార్యనిర్వాహక సంఘం అధ్యక్షుడు హైదరాబాదులో అక్టోబరు 23వ తేదీన సమావేశమై కార్యక్రమ రూపొందించగలదు. ఇతర వివరాలను శ్రీ పోతుకూచి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి-అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు 208 మ్యాబోడుగూడ సికింద్రాబాదు-3 చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

అమ్యూజ్‌మెంట్ పార్కు అనుమతి నిరాకరణ

అనంతపురం మునిసిపాలిటీ నిర్ణయం

అనంతపురం అక్టోబర్ 6

మునిసిపల్ కొప్పలు సమావేశం ఇటీవల చైర్మన్ శ్రీ కె. డి. జ్ఞానయ్య అధ్యక్షతన కింద 10 తేదీన సమావేశమైనది 28వ వార్డు పాటిలేకుండా ఎన్నికైన శ్రీ డి. ఓబుళప్ప సమాజవాదీకారం నీకొప్పలకుగా సభ్యుడు అయినాడు మాజీ మునిసిపల్ చైర్మెన్ శ్రీ డి పి పరమేశ్వరులుశెట్టి మరణం వలన ఖాళీఏర్పడిన స్థానములో అన్న కొడుకైన శ్రీ ఓబుళప్ప పాటిలేకుండా ఎన్నిక కాయబడినాడు.

ఎక్స్ అఫిషియో రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ వాసర్ సర్దారాకి కానుమూతిగా తీర్మానం ఆమోదించి రెండు నిమిషములలెచి నిలబడి మౌనమూతను ప్రకటించారు.

పట్టణములో జరుగుతున్న హాలికార్నరు అమ్యూస్‌మెంటు పార్కుకు అనుమతి కొంటాయా పాత్రుడుకొనుటకు లైసెన్సు మంజూరు చేయాలన్న ప్రతిపాదనను కౌన్సిల్ తిరస్కరించినది 11వ తేదినుండి కొంటాయా మాత్రమే పని కూడదని కౌన్సిల్ భావించినది.

ఇదివరకు హాలీ కార్నరు అమ్యూజ్‌మెంటు పార్కువారు హైకోర్టు మంచి ఉత్తరు తెచ్చుకొని ఒక సంవత్సరం పనిచేసుకున్నారు ఇప్పుడు కొన్నవారు మరల తిరస్కరించారు.

సూర్యాపేట వద్ద లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, అక్టోబరు 6

ఇక్కడికి కి పిడుమైళ్ళ దూరంలోని ఉప్పలపాడ్‌వద్ద మొన్న ఒక లారీకి ప్రమాదంలో భవించి ఇద్దరు మరణించారు. ఐదుగురు గాయపడ్డారు గాయపడిన వ్యక్తులను సూర్యాపేట ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు

జమ్మికుంట కాలేజిని ప్రభుత్వం చేపట్టాలని మంత్రికి విద్యార్థుల విజ్ఞప్తి

హుజూరాబాద్, అక్టోబర్ 6

హుజూరాబాద్‌తాలూకా జమ్మికుంటలో విద్యామంత్రి శ్రీ పి. వి నరసింహారావుకు ఇటీవల కుటుంబనియంత్రణ కేంద్రమును సారంభోత్సవంచేసినారు. ఈసందర్భమున ఆదర్శ కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు శ్రీ పి. జగన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు

వర్సంబ్ శ్రీ వి కృష్ణంరాజు సమాజిక ఆమవతి ఆరోగ్యకరూర్చి మంత్రికి వివరించారు. కళాశాల విద్యార్థులు వాయకుడు శ్రీ ఉమారెడ్డి ఉపన్యసిస్తూ ఈ కాలేజిని ప్రభుత్వం తీసుకోవలయునని విహనల్ పౌరులు కల్పించాలని మంత్రికి విన్నవించారు.

శ్రీ వి. రామస్వామి సందర్భసమర్పణతో సభ ముగిసినది.

ఆగ్నేయాసియా రక్షణకై బ్రిటన్ కొత్త ప్రణాళిక

లండన్, అక్టోబర్ 6 (రాయిటర్)

ఆగ్నేయాసియా రక్షణకుగాను బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన కొత్త ప్రణాళికను బ్రిటన్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మలేషియా సింగపూర్, రక్షణ మంత్రులు త్వరలో చర్చిస్తారు

బ్రిటన్ రక్షణమంత్రి లార్డ్ కార్రింగ్టన్, సింగపూర్ ప్రధాని నిన్న చర్చలు జరిపిన అనంతరం ఈ విషయాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్‌లో సెక్యులరిజం సాధనకై రచయితలు, మేధావుల ప్రతిన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 యు.ఎన్ ఐ

పాకిస్తాన్‌లో సెక్యులరిజం పరిరక్షణ కృషి జరుగవలసి, పీడిత ప్రజల పోరాటాలన్ని బలపర్చడానికి పాకిస్తాన్‌లోని సమస్త రచయితలు మేధావులు ప్రతిజ్ఞ బూనారు.

దేశ అర్థిక రాజకీయ వ్యవస్థలో జరిగిన వాత్మకమైన మార్పుల పూర్వరంగంలో మేధావులు రచయితల పాత్రను గురించి చర్చించడానికి కరాచీలో మొన్న సమావేశమైన రచయితలు మేధావులు పై విధంగా ప్రతిజ్ఞ స్వీకారం చేశారు.

ప్రజలలో కలతిపడిలేకుండా వారికి సమస్యలను అర్థం చేసుకొనే వారి పోరాటాలను సమర్థించడానికి రామన్నజనరల్ ఎన్నికలు సదవకాశాన్ని కల్పిస్తున్నాయని ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ప్రకటించారు.

మహకవి ఫైజ్‌అహ్మద్‌ఫైజ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

ప్రొఫెసర్ కె.కె.అజీజ్ పాకిస్తాన్ మజ్దూర్ హక్కుల్ కిసాన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హమీద్ ఖాన్ భాషానీ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హమీద్ ఖాన్ భాషానీ మొదలగు రచయితలు మేధావులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అచ్చంపేట సమితిలో రైతులకు ఎరువులకై రుణాల పంపిణీ

అచ్చంపేట, అక్టోబర్ 6

ఇటీవల జరిగిన అచ్చంపేట పంచాయతీ సమితి సమావేశాలలో 75 వేల రూపాయల విలువచేసే రసాయనిక ఎరువుల అవసరమైన వ్యవసాయదారులకు పంపిణీ చేయడానికి మంజూరుచేసింది

280 మంది వ్యవసాయదారులు యీ రుణాలను పొందారు.

రసాయనిక ఎరువుల పంపిణీకు ఏ పద్ధతులలో ఉపయోగించవలసిందీ వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ రా చంద్రారెడ్డి, శ్రీ సర్దారీ పరీక్షా: మహమ్మద్‌ఖాన్ వివరించారు.

త్వరలో పెద్దవాగు మరమ్మతుకై విజ్ఞప్తి

ఆర్మూర్,

గత వెలలో నిజామాబాద్‌జిల్లాలో వరదలు రాకుండేలా నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలకు మర్మమగల పెద్దవాగు పూర్తిగా దెబ్బతిని పోయింది మరమ్మతు పనులు జరుగుతున్నాయి కాని ఇంకా పూర్తికాలేదు. దీనివల్ల వయ్యదీలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. పై అధికారులు ప్రజల అభీష్టాన్ని గురించి త్వరలో మరమ్మతు పనులు పూర్తిచేసి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

ఎస్ మోహన్‌చార్య

కొటపల్లి

* * *

పజీరాబాద్‌కు ప్రయాణ సౌకర్యం

ఆర్మూర్,

పట్టణంలోని మిర్యాలగూడ తాలూకాలోని పజీరాబాద్‌కు ప్రయాణయోగ్యంగా లేకపోవడం వలన జనవరిలో కొప్పళ్లో ఏర్పడ్డ రంగలేదు దాదాపు అరు గ్రామాలకు చెందిన ప్రజలు సత్యనారాయణ పట్టణానికి ప్రతిరోజు మిర్యాలగూడెం వస్తూ ఉంటారు. ప్రయాణపన్నులకు గ్రామస్థులు తాలూకా కేంద్రం మిర్యాలగూడెం వచ్చి పనులు కొనగోలు చేసుకుంటున్నారు. మిర్యాలగూడా, పజీరాబాద్ గ్రామస్థుల ఇబ్బందిని గుర్తించి త్వరలో పజీరాబాద్‌కు బస్సుల ప్రయాణ యోగ్యంగా నర్మించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము.

బోనాల మోహన్‌రావు

నీలా సోమేశ్వంరావు

మిర్యాలగూడ

* * *

ఆలేరులో పారిశుద్ధ్య ఏర్పాటు

ఆర్మూర్,

ఆలేరు గ్రామంలో ఐదు వేలమంది గ్రామస్థులు యీ ఎన్నికలు జరగలేదు. దీనివల్ల గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు పనులపేరిట పోయాయి పెద్దసమితి కాలువల పేరిట పరిశుభ్రత లేక చెత్తచెదారాలతో నిండి చిలా అసహ్యంగా కనిపిస్తుంటే మోక్షమే కాకుండా ఉంటుంది. గ్రామంలోని ముఖ్య కాలువలను పేరిలో పరిశుభ్రం చేసి ఏర్పాటు త్వరలో చేయకపోతే కలరా వ్యాపిం అవకాశం ఉంటుంది గనుక ఇందుకు సంబంధించిన అధికారులు తీర్మానాలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను

వెల్లాల సత్యనారాయణరావు

ఆలేరు.

జనవాక్యం

పాలస్తీన గెరిల్లాలకు పర్షియన్ జలసంధి ద్వారా చైనా ఆయుధాలు

బీరుట్, అక్టోబరు 6 (ఎ పి.)

పర్షియన్ జలసంధిమార్గంగా చైనా పాలస్తీనా గెరిల్లాలకు ఆయుధాలు సరఫరా చేస్తున్నదని పాలస్తీనా విమోచనకోసం పోరాడుతున్న గెరిల్లా సంస్థ వాయ్యువార్ పాపులర్ ఫ్రంట్ (పి. డి ఎఫ్) ప్రకటించింది

ఇరాక్‌పాలసీనా గెరిల్లాలకు ఆయుధాల సరఫరా చేస్తున్నట్లు బాగ్దాద్ బేతార ప్రకటనను ఈ సంస్థ బీరుట్ నుండి ప్రచురిస్తున్న పత్రిక అల్-హురియా (స్వాతంత్ర్యం)లో ఖండించింది

"గెరిల్లాలకు ఇరాక్ ద్వారా లభిస్తున్న ఆయుధాలు చైనా నుండి వచ్చినవి" అని పి డి ఎఫ్ పేర్కొన్నది

"ఇరాక్ చేసున్నట్లు చైనా సంపిన ఆయుధాలు తన భూభాగం ద్వారా గెరిల్లా బృందాలకు తీసుకుపోవడానికి అనుమతించిన మాత్రమే" అని అందులో వివరించారు

పి డి ఎఫ్‌కు మావో అనుకూల వామపక్ష పక్షాలకు వాయ్ యత్నం పక్షానున్నారు ఉయనవ చందినవారికి లేదా పట్టిబడిన వారికి బోర్డాన్ ప్రభుత్వం 14 వేల డాలర్లు (1 డాలర్ 5వేల రూపాయలు) బహుమతిగా ప్రకటించింది.

కాకరీ జారిపడడ్ (మార్క్సిస్టు) వాయకత్వానున్న పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా (పి.ఎఫ్ ఎల్. ఎఫ్)కు, పాపులర్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌కు పరోక్షంగా చైనామంది ఆయుధాలు లభించాయి

పర్షియన్ జలసంధి వాయువ్య భాగంలో ఉన్న ఇరాక్ రేవులు బస్రా ఉమ్‌కసర్‌లలో చైనా పాలస్తీనా గెరిల్లాలకోసం ఆయుధాలు దించినట్లు అసియా దౌత్యవర్గాలు తెలిపింది అక్కడి నుండి వాటిని ఇరాక్ ఎడారిద్వారా జోర్డాన్‌కు సరఫరా చేస్తున్నారు.

మధ్యేమార్గం అవలంబిస్తున్న గెరిల్లా సంస్థ అల్‌ఫతాను చైనా గత సంవత్సరం ఆయుధాలు సరఫరా చేయడం మొదలెట్టినప్పటినుండి ఈ కొత్తమార్గాన్ని ప్రారంభించారు.

పాలస్తీనా వర్గాల ప్రతివిధిగా చైనా అల్‌ఫతాన్ని గుర్తించింది అయితే, పి డి ఎఫ్, పి ఎఫ్ ఎల్ ఎఫ్ సంస్థలకు కూడా చైనా ఆయుధాలు సరఫరాచేస్తున్నట్లు గెరిల్లా సరాలవారు తెలిపారు

"పాలస్తీనా గెరిల్లాలకు చైనా కనుపన్న ఘనమైన సహాయపడ్డ" అల్‌ఫతా వాయకుడు యాసర్ అరఫత్ చైనా పథాన చౌ-ఎన్‌లైకు శుభాకాంక్షల తెలుపుతూ ఒక సందేశం పంపినట్లు యు ఎస్ ఐ. డి పి. ఐ. వార్తాసంస్థలు తెలియజేశాయి

"పాలస్తీనా ప్రజలు తమ పక్షాన ఉన్న మిత్రులను ఎప్పటికీ మరచిపోరు. ఈ మిత్రులలో చైనా ప్రజలది ప్రథమ స్థానం" అని అరాఫత్ తన సందేశంలో పేర్కొన్నారు

మైసూరు వాసుల శ్రద్ధాంజలి

హైదరాబాద్, అక్టోబర్ 6

మైసూరులో వివసించే సుమారు 20 వేల మంది అరబ్ జాతీయుల ఆదివారం రాత్రి సమావేశమై యాసర్‌కు జోహార్లర్పించారు. అఖిల భారత అరబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన యీ సభకు ఉపాధ్యక్షుడు బిన్‌సలా అధ్యక్షత వహించారు.

క్రియుతులు శ్రీనివాసలు హాజరై మైసూరు నుండి అయిదు ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ వెంకటావుకు పితృ వియోగం

హైదరాబాద్, అక్టోబర్ 6

అమీర్‌పేటలోని ప్రకృతి చికిత్సా కేంద్రం వ్యవస్థాపకులు డాక్టర్ బి వెంకటరావు తండ్రి శ్రీ బలదేవరావు పట్టిమ గోదావరి జిల్లా పీర్ వారంలో మన్న కాలధర్మం చెందారు ఆయన వయస్సు 76 సంవత్సరాలు, ఆయనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు.

విద్యార్థులకు వసతి సౌకర్యంతో మూడు పాఠశాలల ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్ అక్టోబర్ 6 (పి టి ఐ)

బీహార్, మహారాష్ట్రలలోవలె విద్యార్థులకు నివాసవసతి సౌకర్యాలు

1, 2, 3 లు మాత్రమే

ఎక్కువైన వాయిదాలలో [illegible] లాప్టాప్టరు పంగాలు వాటిలు, స్టీల్ ఫర్నిచర్, సెయిల్‌లెస్ స్టీల్ ఫ్యూర్ సెట్ సెకిల్స్ మాయంగి మిషన్లు, పోపా.కమ్ బెడ్, ప్రెషర్ కుక్కర్లు. మొదలగు విలువైన వస్తువుల పొందుటకు 1,2,3 రూపాయల చెట్టుబడి పెట్టండి.

లేదా మీకు నచ్చే ఏ ఇతరవస్తువు

బాలికాలో చేరుటకు

ఆఖరు తేది 12-10-70

ముఖ్య ప్రకటన

ఇంటివద్దకు వాయిదాల పైకం చెల్లించవలసిన తేదీలు 12-10-70

తేదీలోపు చెల్లించవలెను

సంప్రదించండి: పి. బి. 35401

శాంతి ఎంటర్ ప్రైజెస్ స్కీమ్స్

గవర్నమెంట్ రిజిస్టర్డు నెం. 809

గాంధీ విగ్రహంవద్ద వారాయణగూడ

యూనివర్సిటీరోడ్.

హైదరాబాద్-29 (ఆం. ప్ర)

SHANTI PUBLICITY (R-4799)

టింబర్‌సంస్థ పేరుమారు

ఇదివరలో రాజేశ్వర్ టింబర్‌మార్టు పేరుతో విరజిమ్మున్న వ్యాపార సంస్థను 10-4-1970 నుండి శ్రీకృష్ణా టింబర్ మర్చంటుగా పేరు మార్చబడింది

ప్రొప్రైటర్

ఆకుల వెంకటయ్య

జనగామ

(ఆర్-5822)

దసరాకు

సిద్ధంచేయుటకు

నేడే మీ వస్త్రాలను

పంపండి

ఫ్యాషన్స్ (ఎల్బీనగర్)

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

మీకు సర్వీసు చేయుటకు

24 కేంద్రాలు గలవు

(A.A.)

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దెహములమీద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును

తయారుదారు: [illegible]

పోయిన యౌవనము సమకూర్చుకొనండి

పురుష వ్యాధులకు? బలము, ఉత్సాహము యౌవనము పొందుటకును-స్త్రీ పురుష సంబంధ రహస్య మర్మ వంకట-వ్యాధుల నివారణకుగాను

స్త్రీల వ్యాధులకు? బహిష్టు సంబంధమైన ముట్టు కూలతో సంతానోత్పత్తి లోపము హస్తత్వము ధరించక అంటు వ్యాధులేగాక గర్భస్థ అపుడేగా-చిత్ర చేయబడిన కాపున మీరు నివారణ కొరకుగాను స్వయంగా: డా. చౌదరి (గవర్నమెంటు రిజిస్టర్డు) గారిని ఉదయం గం 9 నుండి మ॥ 1-00 మరియు సా. 4 నుండి 8 గంటల వరకు సంప్రదించండి

గమనిక: ఆదివారంకూడా తెరచియుండును.

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్ టాకీసు ఎదుట, బాంబాగ్ రోడ్ హైదరాబాద్

మీకు నచ్చిన అనేక నమూనాలు

గ్వాలియర్ డి. సి. ఎమ్. రేమండ్

మరియు

ఇతర అనేక మిల్లుల వస్త్రాలు

సూటింగులు

పర్టింగులు

DASSERA

ప్రత్యేకంగా తెప్పించాము

MOHANS

MODERN WEAR

ABID ROAD. Next To Palace Talkies. HYDERABAD.1.

(A.A.)



నక్సలైట్ కార్యకలాపాలు బెంగాల్‌లో పదహారు జిల్లాలకు విస్తరణ

కలకత్తా, అక్టోబర్ 6 (యు.ఎన్.ఐ.)

పశ్చిమ బెంగాల్‌లోని పదహారు జిల్లాలలోనూ ఇప్పుడు నక్సలైట్ దౌరన్యాల వ్యాపించినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎమ్. ఘోష్ విన్న ఇక్కడి తెలియజేశారు

నక్సలైట్ కార్యకలాపాలను అరికట్టడానికి నక్సలైట్లను గాంధీ భక్తులకు భంగం కలిగించే. ఇతరులనూ అరెస్టుచేయడానికి తాము ఒక పద్ధతిని అనుసరించనున్నట్టు శ్రీ ఘోష్ చెప్పారు. ఐతే తాము ఏవర్యలను అనుసరించేది మట్టుకు ఆయన వివరించలేదు

జాదవపూర్, చేపాల, డమ్‌డమ్ పోలీస్ స్టేషన్లను పదిశాఖలుగా విభజించి పటిష్టం చేయనున్నట్టు ఆయన తెలిపారు

మెట్రోపాలిటన్ పోలీస్ శాఖను విస్తరించి కలకత్తా నగర భాగాన్ని అందులో చేర్చినప్పటికీ ఇంకా తుదివిధ్యయం తీసుకోలేదని శ్రీ ఘోష్ అన్నారు.

బెంగాల్ ప్రభుత్వోద్యోగుల సమన్వయ సంఘానికి గుర్తింపు రద్దు

కలకత్తా అక్టోబర్ 6 (పి.టి.ఐ)

మార్క్సిస్టుల నాయకత్వంలోగల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వోద్యోగుల సంఘాల సమన్వయ సమితికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గుర్తింపును రద్దుచేసినది

ప్రభుత్వోద్యోగుల ఉద్యోగ విషయాలను యీసంఘం అనేకపాడు ఉల్లంఘించినందువల్ల యీ చర్య గైకొనవలసి వచ్చిన దని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు 1967 జూన్ నెలలో కొలి బక్కసంఘటన ప్రభుత్వం యీ సంఘాన్ని గుర్తించినది

మధ్యప్రాచ్య దేశాలతో అమెరికా సంబంధాలు

మెరుగైనాయని నిక్సన్ అభిప్రాయం

వాషింగ్టన్, అక్టోబర్ 6 (ఎ. ఎప్. పి)

మధ్యప్రాచ్యంలోను, తద్వారా ప్రపంచంలోను శాంతి పరిరక్షణలో అమెరికా ఎంతగానో సహాయ పడినదని తనకు పూర్తిగా నమ్మకం కలిగినదని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు

యూరప్ దేశాలలో ఎనిమిది రోజుల పాటు పర్యటించి స్వదేశానికితిరిగి వచ్చిన నిక్సన్ విలేకరులతో మాట్లాడుతూ మధ్యప్రాచ్య దేశాలతో అమెరికా సంబంధాలు మెరుగైనాయని అన్నారు.

తెలుగులో బోధనను విజయవంతం చేయాలని విద్యామంత్రి ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, అక్టోబర్ 6

తెలుగు బోధనాభాషగా ఏర్పాటుచేసిన పాఠ్యాంశాన్ని విజయవంతం చేయాలని విద్యామంత్రి శ్రీ పి. వి నరసింహారావు ఇక్కడ ఒక జూనియర్ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు

కొత్త కళాశాలలు ఏర్పాటు కావడం నిజానికు వ్యతిరేకంకాదనీ, ఐతే ఆ విధంగా కళాశాలలు ఏర్పాటు చేయదలచినవారు స్వయంగా ధనాన్ని సమకూర్చాలని విద్యామంత్రి అన్నారు

కంబోడియాను రిపబ్లిక్‌గా ప్రకటించే సూచన

వాంటెన్ అక్టోబరు 6 (రాయిటర్)

ఈనెల 9వ తేదీన కంబోడియా రాజ్యం గణ తంత్ర రాజ్యంగా ప్రకటించటం జరుగుతుందని విశ్వసనీయ వరాల ద్వారా తెలియ వచ్చింది

అమెరికా 25వ వార్షికోత్సవాలకు హాజరయ్యేందుకు న్యూయార్క్ వెళ్లే ముందుగానే కంబోడియా అధ్యక్షుడు శ్రీ చెంగ్‌హెంగ్ ఈ ప్రకటన చేయవచ్చునని ఆ వార్తలు తెలియ జేశాయి

అధికార ప్రకటన అయిన అనతి కాలంలోనే కొత్త రాజ్యాంగ పద్ధతికి ప్రజల మద్దతును పొందేందుకై రిఫరెండం నిర్వహించ వచ్చునని ఆ వార్తలు తెలియజేశాయి.

22నుండి నగరంలో అఖిలభారత పోలీసు సమ్మేళనం

హైదరాబాద్, అక్టోబర్ 6 (యు ఎన్ ఐ)

అష్టమ అఖిలభారత పోలీసు సమ్మేళనం ఈనెల 22నుండి 24వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది ఈ మూడు రోజుల సమ్మేళనానికి రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాపనోత్సవంలో ప్రసంగిస్తారు.

ఈ సమ్మేళనం నిర్వాహకవర్గం, అధ్యక్షులుగా పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కాపు సత్యజయరాం వ్యవహరిస్తారు

పోలీసు సిబ్బంది ఉపకరించే శాస్త్రీయ పరికరాల ప్రదర్శనకూడా ఈ సమ్మేళనంలో నిర్వహించనున్నారని పోలీసు ఐజి శ్రీ నరసింహుల తెలియజేశారు.

శాంతి ఒప్పందాల నీడల్లో శాశ్వతనిద్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

పోరుకు దిగిన ప్రత్యర్థివర్గాల వారిని దారికితెచ్చి వారిని ఉపన్యాసం చేసి అహోరాత్రాలు నిర్విరామంగా కృషి చేసి నానాఅవస్థపడి శాంతి ఒప్పందాలు కుదిరిన సందర్భాలలో ఇదంతాజరిగిన కొద్దిసేపటిలో ఎవరో ఒక మహానయకుడు ఈ లోకానికి శాశ్వతంగా దూరమైనారు

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధాన్ని అంతమొందించడానికై 1966 సంవత్సరం జనవరిపదవతేదీన తాష్కెంట్‌లో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్-భారత ప్రధాని లాల్ బహాదుర్‌శాస్త్రుల మధ్య ఒప్పందం కుదిరిన కొన్నిగంటలలోనే లాల్ బహాదుర్ శాస్త్రి మరణించారు.

జోర్డాన్‌లో పంకుల సమరంలోఉన్న గెరిల్లాలకు జోర్డాన్‌రాజసేనలకు మధ్య శాంతి ఒప్పందం కుదిర్చిన కొన్నిగంటలలో గత నెల 28వ తేదీన ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ శాశ్వతంగా కన్నుమూసినారు.

లంచం తీసుకున్నట్లు వరంగల్ డిప్యూటీ కలెక్టర్‌పై ఆరోపణ

10వ తేదీన హైదరాబాదు కోర్టులో కేసు విచారణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, అక్టోబరు 6

వరంగల్ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తూ ఉండిన శ్రీ పి వి రామారావుపై గల అభియోగం గత శనివారం నాడు హైదరాబాద్ స్పెషల్ జడ్జి శ్రీ కె. వి. నరసింహారావు కోర్టులో విచారణకు వచ్చినది.

హుస్నాబాద్ గ్రామంలో నాలిగాగు మునకలోని భూములను మంజూరు చేసినందుకుగాను శ్రీ బద్దాల చందర్‌రావు డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. వి. రామారావుకు 3 వేల రూపాయలు లంచం ఇస్తుండగా వరంగల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి రామారావు పట్టుకున్నారని ప్రాసిక్యూషన్ అధికారులు తెలియ జేశారు.

ఈ కేసు పై విచారణ 10 వ తేదికి వాయిదా పడింది.

అరబ్ దేశాలతో చర్చలకు ఇజ్రాయిల్ సంసిద్ధత

పారిస్, అక్టోబర్ 6 (రాయిటర్)

శాంతియుతంగా వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఈజిప్టుతోనూ, జోర్డాన్‌తోనూ మరేదేశంతోనైనా చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయిల్ ప్రధాని గోల్డామీర్ ప్రకటించారు

పాలస్తీనా గెరిల్లావాయకుడు అరాఫత్‌తో చర్చలు జరపడానికిమాత్రం తాము సిద్ధంకాదని ఒక పత్రికాప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు

జోర్డాన్‌లో పాలస్తీనావారి జబాయి అధికంగా ఉన్నదనీ, జోర్డాన్‌ను తమ దేశంగానే వారు తీర్చిదిద్దుకోవచ్చనీ ఇజ్రాయిల్ ప్రధాని అన్నారు

కేంద్ర ఎక్సైజ్‌శాఖ అధికారిపై అవినీతి ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6

రాజమండ్రి కేంద్ర ఎక్సైజుశాఖ అసిస్టెంట్ కలెక్టర్ అందరికీ తెలిసిన అదాయాన్ని మించిన ఆస్తులు సంపాదించినందుకూ, ప్రభుత్వపు కోటాలుంచి రెండు స్కూటర్లు తీసుకొన్నందుకూగాను పేర పరిశోధన కేంద్రం వంక అయనపై అభియోగం తీసుకొనివచ్చి దర్యాప్తు జరిపింది మరో సందర్భంలో దొంగసంతకాలు చేసినవత్రాలు ఆధారంగా ఆరు గూడ్సుపెట్టెల బొగ్గు విడుదల చేసినందుకుగాను విశిగురి పట్టణ రెలు సేషనకు చెందిన ఇద్దరు గుమస్తాలపై అభియోగం తీసుకొనివారపడం జరిగింది.

అచ్చంపేట సమితిలో కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 6

అచ్చంపేట పంచాయతీ సమితిలో కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు ఇటీవల జరిగాయి

అమ్రాబాద్, సిద్దాపూర్, రంగాపూర్, లింగాల్, అచ్చంపేట మొదలైన గ్రామాలలోని వివిధ శిబిరాలలో 61 మందికి వాసెక్టమీ ఆపరేషను చేశారు. డాక్టర్ జి. వారాయణ, డాక్టరు ఖాజిమ్ హుస్సేన్ ఖురేషి, డాక్టరు ఎన్. వి. గుప్తా ఈ ఆపరేషన్లు నిర్వహించారు. శిబిరాల ఏర్పాట్లలో బాగు అభివృద్ధి అధికారి శ్రీ జనార్దన్ పవన్ తహసీల్దార్ శ్రీ షేక్ గులామ్‌అలీ డాక్టర్లకు సహకరించారు.

క్యూబాలో అణ్వస్త్రవాహక జలాంతర్గాముల స్థావరం నిర్మాణం

సెనేటర్ ఫుల్ బ్రైట్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబర్ 6 (యు. పి ఐ)

క్యూబాలో అణ్వస్త్రవాహక జలాంతర్గాముల స్థావరాన్ని రష్యా నిర్మిస్తున్నదనే వార్తలు కేవలం అమెరికా ప్రజలను కాంగ్రెస్(పార్లమెంట్)ను భయపెట్టి రక్షణ వ్యయం పద్దుల క్రింద ఎక్కువ మొత్తాన్ని మంజూరు యించుకోవడానికి మాత్రమే ఉద్దేశించినదని సెనేటర్ విలియం ఫుల్ బ్రైట్ అన్నారు.

ప్రతి సంవత్సరం రక్షణ పద్దులను ఆమోదించే సమయంలో ఏదో ఒక పరాంతిపు పుట్టిస్తూనే ఉన్నారని ఫుల్‌బైట్ అన్నారు.

రక్షణశాఖ అధికారులు గత వారంలో సెనేట్ కమిటీ ముందు సాక్ష్యం ఇచ్చినప్పుడు స్థావరం నిర్మాణాన్ని గూర్చి కమిటీకి సచ్చ చెప్పలేక పోయారని ఆయన అన్నారు.

'ఇసామ్ మతంపేరుపై స్వప్రయోజనాల సాధన'

పాక్ ప్రభుత్వంపై ప్రముఖకవి ఫైజ్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

పాకిస్తాన్‌లోని పాలకవర్గం తమ రాజకీయ ప్రయోజనాల సాధనకై ఇస్లామ్ మతాన్ని ఉపయోగించుకొంటున్నదని సుప్రసిద్ధ కవి పద్మభూషణుడు ఫైజ్ అహ్మద్ ఫైజ్ విమర్శించారు

ఫైజ్ అహ్మద్ ఫైజ్ విన్న కరాచీలో జరిగిన అఖిల పాకిస్తాన్ రచయితల మహాసభలో ప్రసంగిస్తూ స్పష్టంగా విమర్శించారు

పురోగామి ముస్లిమ్ యువతరం పాలకవర్గం పీడన గావుస్తున్నదనీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ అభివృద్ధి విరోధక పోరణిని ఎదుర్కొనవలసిన బాధ్యత యువకులు, విద్యార్థులు మేధావులపై గలదని మహాకవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ అన్నారు.



కూల్ సృష్టి మీకు నూత్న గగుర్పాటు.

మెంథాల్ ఫిల్టర్‌లోనే వుంది ఆ వీర్పాటు.

కూల్ మెంథాల్ ఫిల్టర్ గారిడీలో మీరు మిమ్మల్నే మర్చిపోతారు. ఆశ్చర్యపడకండి. కాలుస్తుంటే ఆ మజాయే వేరు. ఆ సిగరెట్టే అలాంటిది. ఇదుగో కూల్ వాల్చి చూడండి. ఏదయ్యిందో అర్థమౌతుంది. మరొక జతకు నిజంచెప్పండి. మీ మనసు ఎప్పుడైనా ఉందేదా? మీరు పొందే యీ ఆనందమూ వెల రు॥ 1.16 20 కి రూ. 1.16 58 పైసలు లక్ష 10

సరళ టోబాకో వారి నాణ్యమైన వస్తువు

ifam-NTC-3A

ఖుష్ బొనన్జా

ప్రపంచంలోని కేంద్రాలను అన్నిటిని గ్రహించు శక్తిగలిగిన మార్కెట్లో నిజంగా

మొట్టమొదటి రెండు బాండుల ట్రాన్సిస్టరు



మూడు ఉజ్వలమైన క్రొత్త ఖుష్ సాంకేతిక విజయాలవలన, బొనన్జా యొక్క ఆశ్చర్యకరమైన కార్య దక్షత సాధ్యమయింది.

1 యాంటీ-షేడ్ పాలిష్ స్టీల్ ఫినిష్ 2 అదనపు 'స్టో-మోషన్' ట్యూనింగ్ విధానం 3 రెట్టింపు పెద్దదగిన ట్యూనింగ్ స్కేల్

ఖుష్

సాంకేతిక నిపుణులు ప్రతి రేడియోను అందిస్తుంది

సికిందరాబాద్:

1 చెల్కా ఎంటర్‌ప్రైజెస్: రాష్ట్రపతిరోడ్ ఫోన్: 74823, 76716, 73681 2 గీతాంజలి, అమూల్ స్టోర్స్: 2, మహాత్మాగాంధీరోడ్: ఫోన్: 73590 3 హరిహర్ సర్వీస్ సెంటర్: మహాత్మాగాంధీ రోడ్, ఫోన్: 75034. 4. జయ సైకిల్‌మార్ 59/3, పెయింటల్ మేరీస్‌రోడ్ ఫోన్ 76539. 5 వాసుదేవ్ బ్రదర్స్, 3-3-379. సుభాష్‌రోడ్ ఫోన్: 72102

హైదరాబాద్:

1 గేలార్డ్స్, సుల్తాన్‌బజార్: అండ్ చిక్కడపల్లి ఫోన్: 53241, 37585 2 మోహన్ రేడియో అండ్ వాచ్ స్టడ్స్, బ్యాంక్ వీధి ఫోన్: 43100 3 రాయల్ రేడియోస్, రాయల్ హోటల్ దగ్గర, [illegible] ఫోన్: 53693. 4. రతన్ పెంటరీ 5-8-528 ఆబిడ్‌రోడ్ 5 పోలా ఎలక్ట్రానిక్స్ లకిడి-కా-పూల్ ఫోన్: 33854. 6 శ్రీ గోపీనాథ్ [illegible] ఎంటర్‌ప్రైజెస్ బేగంబజార్, ఫోన్: 41189. 7 శ్రీ విజయఎలక్ట్రానిక్స్, యూనివర్సిటీ రోడ్, నల్లకుంట, ఫోన్: 35320.

డిస్ట్రిక్ట్ డీలర్లు:

1 ఉత్తర్‌వారీ స్టోర్స్, గాంధీ రోడ్, ఆదిలాబాద్ ఫోన్: 153 2 ఆజీజ్ అండ్ కంపెనీ బస్ స్టాండ్, బోధన్ 3 ఇంటర్నేషనల్ రేడియోహౌస్, టవర్ రోడ్ కరీంనగర్ 4 మోహన్ బ్రదర్స్: వరంగల్ రోడ్ ఖమ్మం. 5 శ్రీబాలాజీ యువైటెడ్ ఏజన్సీ, సెంట్ బ్యాంక్ రోడ్ మహబూబ్‌నగర్. 6 దాస్ వాచ్ అండ్ రేడియో కంపెనీ, రాష్ట్రపతిరోడ్, విజయవాడ. 7 రమేష్ రేడియో హౌస్, జయప్రకాష్ నారాయణ్‌రోడ్: వరంగల్. 8. లోయ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్: రేడియో డీలర్స్: విద్యానగర్ కాలనీ నల్గొండ.

డిస్ట్రిబ్యూటర్లు: జేపి ఎలక్ట్రానిక్స్ 69, రాష్ట్రపతిరోడ్. 73713, 72000 లైడ్ ఎంక్వయిరీలు పంపబడతాయి.

హైదరాబాద్ టెలిఫోన్స్

గాలిగూడ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్

గాలిగూడటెలిఫోన్ఎక్స్ఛేంజ్‌లో అయ్యవరకైన రిపేర్లు పూర్తయినవి. గాలిగూడ ఎక్స్ఛేంజ్‌కి వెళ్ళవలసిన 40,000 వైర్లు హైదరాబాద్‌నిలిమండి వెళ్ళుచున్నవి. యీ వైర్లన్నీ యీమధ్య వచ్చిన వరదలకు బాగా దెబ్బతిని పోయినందున విడివిడిగా అన్నిటినీ పరీక్షించాము. సర్వీసు మామూలుగా తిరిగి ప్రారంభమైనది. ఉద్యోగులు 24 గంటలవ్యవధిపైన రాత్రింబవళ్లు పనిచేశారు.

22వతేదీనుండి ఈరోజువరకు పనిలిఫోన్ చందాదారుని సర్వీసు పనిచేయకపోవుచున్నయెడల అట్టివారు ప్రత్యేకంగావున్న మీటరు లేని ఫోన్‌నెం: 404 కు ఫోన్ చేయవచ్చును. ఇతరవిద్యార్థులు 1088 చేయవలెను. ఒక వారంరోజులలోపల శాశ్వతమైన రిపేర్లు ప్రారంభిస్తారు. అమితంగా కేబుల్ సర్వీసు దెబ్బతిన్న ఈ సందర్భంలో మా సహకరించిన పురప్రజలను అభినందిస్తున్నాము.

పి కె రాయ్‌చౌదరి
డిస్ట్రిక్ట్ మేనేజర్: టెలిఫోన్స్,
హైదరాబాద్-33.

హైదరాబాద్-33.
తే: 6-10-1970.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సూపర్ వైజరీ స్టాఫ్ కోటరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బిల్డింగ్, నక్లోశాంతి హైదరాబాద్

ప్రకటన

హైదరాబాద్ కవాడిగూడ వార్డు నెం: 1లో త్రి వై గోపాలదాస్ లేఔట్ లో 355 55 చ గజములవిస్తీర్ణం గలిగి పాట్ నెం: 23లో నిర్మించిన బిల్డింగ్ గురువు తెలిసిన పరిహారులలో శ్రీకంభంపాటి సీతారామకృష్ణశాస్త్రి గారి మరణ మానవ్యులలో ఒకరి పక్షమున కొనుటకుగాను మేము శ్రమించుకున్నాము:-

తూర్పు: 30' రోడ్ పశ్చిమం: పాట్ నెం: 32 దక్షిణ పాట్ నెంబర్: 24లో ఇలు, ఉత్తరం: పాట్ నెం. 22లో ఇలు.

పైన పేర్కొన్న వ్యవహారానికి ఎవరికైన, ఏవిధమైన అభ్యంతరం వున్నయెడల దిగువ తెల్పినవారికి 12-10-19 0 తేదీలోపు వస్తే రోజులలో అందజేయవలెను గడువు తేదీతర్వాత ఎట్టి క్లెయిములు, అభ్యంతరాలు పరిశీలింపబడవు.

కార్యదర్శి

కలుపుకుంటాడు.

సహకార
సొసైటీ లిమిటెడ్
కరీంనగర్
రిజిస్టర్డ్ నెం: 321/టి డి

వేలం ప్రకటన

కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆఫీసు ఆవరణలో అక్టోబర్ 15వ తేది ఉదయం 11 00 గంటలకు జరిగేవున్న సభలో వున్నటి ఒక జీప్ నెం: ఏ పి ఆర్ 789 మరియు లారీ నెంబరు: ఏ పి ఆర్ 823ల బహిరంగ వేలంలో అమ్మబడును.

1. వాహనాలను పైన పేర్కొన్న అడ్రసులో పనిరోజుల్లో ఉదయం 10-30 నుండి సాయంత్రం 5-00గంటలవరకు తనిఖీ చేసుకోవచ్చును.
2. వేలంలో పాల్గొనదలచేవారు రు: 1000/- రొక్కం లేదా డిమాండు డ్రాఫ్టుతోపాటు మీ దరఖాస్తులో మీ అడ్రసు వివరాలు పేర్కొంటూ చెల్లించవలెను
3. వేలం అయిన తర్వాత ప్రదేశంలో మొత్తం పైకంలో 1/4 వంతు చెల్లించవలెను. మరియు 3 రోజులలోపల పూర్తి పైకం చెల్లించి వాహనాలు తీసుకొని వెళ్ళవలెను నిర్ణీత గడువులోపల వాహనాలు తీసుకొని వెళ్ళని పక్షంలో డిపాజిట్ పైకం స్వాధీనపరచుకోబడును.
4. పాట అంగీకరించుటకు సొసైటీవారు హక్కుగలిగి వున్నారు వేలం వివరాలకు సొసైటి బిజినెస్ మేనేజర్‌ను ఆఫీసు వేళల్లో సంప్రదించండి.

వి జగపతిరావు
ప్రెసిడెంట్

ఏ చీరనైనా ఎన్నుకోండి.... రు. 25 మాత్రమే

ప్యాంటు మరియు బుషర్ పీస్
రు. 20 లకు మాత్రమే

మరియు ఇతర రకములపైన
10% రుసుము ఇవ్వబడును
ఈ సదవకాశము వదులుకోకండి!
అలరించిన ఆభరణము!! త్వరపడండి!!
నగరంలోని ప్రముఖ షో రూమ్:
న్యూ శ్రీనివాస వస్త్రాలయం
3-3-842 న్యూ జనరల్‌బజార్, సికింద్రాబాద్

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Oct. 6

The following is the provisional list of successful candidates in Typewriting (written examination) held in July/August, 1970. These candidates have to undergo the oral and practical examinations which will be held from 21st to 24th October, 1970 at the Centres where the written examinations were previously conducted. The candidates who have failed in Typewriting (Lower & Higher) written examination held in July/August, 1970 are allowed time upto 19-10-1970 without late fee, to submit their applications for December 1970 examinations.

TYPEWRITING LOWER

Vijayawada Telangana and Rayalaseema areas:

VIJAYAWADA: 8338 47 52 54 55 57 58 59 61 63 69 80 81 83 84 86 89.

8424 26 27 57 58 62 74 75 92 93 95.

8509 19 21 24 30 33 40 42 43 45 47 48 53 54 65 67 86 87 88 92 97 99.

8600 04 18 19 20 22 23 25 26 27 28 29 30 34 35 47 49 53 54 62 64 67 68 73 74 78 79 80 86 87 88 95 99.

8700 04 05 10 13 14 15 24 29 30 31 36 37 40 43 45 46 47 49 55 58 63 65 67 69 70 71 72 79 81 82 83 85 86 91 94 96 98 99.

8800 26 27 32 35 42 53 66 67 68 72 77 91 93 94.

8903 10 17 26 31 43 44 60 62 64 75 88 89 92 94 95 97 98.

9000 02 04 42 43 44 46 65 69 73 74 78 82.

9105 05 07 15 21 22 24 25 26 28 42 57 70 71 75 77 78 79 81 89 90 91 94.

9209 10 11 12 13 14 15 17 18 19 20 21 22 27 31 33 46 51 53 54 64 74 95.

9301 08 11 13 15 19 30 46 49 50 53 54 55 57 58 60 61 67 77 78 81 82 84 85 86 96 97.

9400 02 03 06 11 12 15 18 47 53 79 82 86.

9504 05 17 18 20 22 23 24 25 35 37 38 40 45 47 49 51 53 54 55 58 61 64 65 66 70 71 72 75 77 78 79 81.

9607 13 27 42 46 49 60 62 65 67 69 75 90 94 97 98.

9700 01 03 04 18 19 21 48 53 56 62 63 77 78 83 99.

9806 13 25 26 27 31 32 33 34 36 41 46 48 52 57 65 68 80 83 84 85 86 99.

9900 02 03 04 05 06 07 08 11 15 18 21 26 27 28 49 50 51 52 58 69 70 72 73 74 84 85 86 96 97.

10002 03 08 15 28 29 30 33 38 and 10108.

NELLORE

14408 12 18 20 21 22 24 35 36 38 41 44 45 49 50 51 55 57 61 64 68 73 74 82 83 89.

14503 04 09 10 11 12 13 15 22 24 25 26 30 32 33 43 55 56 65 66 68 69 78 79 82 86 88 89 90 91 92 97 99.

